# జీపీఓస్

# రాష్ట్ర కమిటీ ఏకగ్రీవం

వనం నాగయ్య, కెరటం న్యూస్ బ్యూరో



## చీఫ్ గెస్ట్‌లుగా టీజీఈజేఏసీ బాధ్యులు లచ్చిరెడ్డి, రామకృష్ణ




గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ (జీపీవోఓఏటీజీ) రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా జరిగింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం(ఎస్‌వీకే)లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి జీపీఓలు భారీగా తరలివచ్చారు. టీజీఈజేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి, కో చైర్మన్ కే.రామకృష్ణ ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఈ కార్య్కమానికి తొలుత అందెశ్రీకి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర కమిటీ సమావేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి మాట్లాడుతూ...గ్రామ పాలన అధికారులు ప్రజా ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తేనే క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం భావిస్తుందన్నారు. జీపీవోల సమస్యలను పరిష్కరించే బాధ్యత గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తీసుకుంటుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న పరిస్థితి నుంచి ప్రభుత్వ సహకారంతో రెవెన్యూ వ్యవస్థను గ్రామగ్రామాన పునర్నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు మేలు జరగాలంటే సంఘం నాయకుడి పాత్ర అత్యంత కీలకం అన్నారు. నాయకులకు పోరాట పటిమ ఉండాలన్నారు. గతంలో రెవెన్యూ వ్యవస్థ చెల్లాచెదురవ్వడాని అనేక కారణాలు ఉండవచ్చు, కానీ ఇకముందు రెవెన్యూ వ్యవస్థను కాపాడుకునేందుకు మనందరం సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. మనందరం ఏకమై మన సమస్యలు పరిష్కరించుకుంటూనే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓఏటీజీ సలహాదారులు, ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కో-చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, పాక రమేష్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి వి.బిక్షం, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి మల్లేష్ సమక్షంలో లచ్చిరెడ్డి జీపీఓఏటీజీ రాష్ట్ర కమిటీని ప్రకటించారు.





### జీపీఓఏటీజీ రాష్ట్ర నూతన జంబో కార్యవర్గం

1)అధ్యక్షులుగా గరికె ఉపేంద్ర రావు, హైదరాబాద్ 2)మహిళా అధ్యక్షురాలు.. కంది శిరీషారెడ్డి, హన్మకొండ 3) ప్రధాన కార్యదర్శులు.. అర్జున్ మల్లారం, సిరిసిల్ల, ఆర్. విజయ్‌కుమార్, నాగర్ కర్నూలు, 4) కోశాధికారి.. ఇంజమూరి ఈశ్వర్, రంగారెడ్డి, 5) సెక్రెటరీ జనరల్.. వి.లక్ష్మీ నర్సింహులు, మహబూబ్‌నగర్, దాసరి వీరన్న, యాదాద్రి భువనగిరి, 6) అసోసియేట్ అధ్యక్షులు, ఏవీ జ్యోతిరెడ్డి వరంగల్, కారుమూరి చంద్రయ్య, హైద్రాబాద్, ముధుం చిరంజీవి, కామారెడ్డి, 7)ఉపాధ్యక్షులు.. బచ్చలకూర పరమేష్, వనపర్తి, ప్రతిభ, మంచిర్యాల, ఎం.చంద్రశేఖర్‌గౌడ్, నాగర్‌కర్నూల్, లచ్చిమళ్ళ నర్సింహారావు, సూర్యాపేట, లక్ష్మీనారాయణ, సంగారెడ్డి, రాచకొండ నాగలక్ష్మి ఖమ్మం, 8) కార్యదర్శులు.. కోనబోయిన ప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం, బోళ్ళ శ్రీనివాస్ వరంగల్, బండి శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి, సునీత ములుగు, నీరుడు మల్లీశ్వరి సంగారెడ్డి, కోటేశ్వరరావు ఖమ్మం, 9)ఆర్గనైజింగ్ కార్యదర్శులు.. ముత్యాలు, రంగారెడ్డి, చర్ల శ్రీనివాస్ ఖమ్మం, పృథ్వీ, నిజామాబాద్, పి. వరలక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం, కావలి వెంకటయ్య వికారాబాద్, అశోక్ మహబూబాబాద్, 10) సంయుక్త కార్యదర్శులు.. ఆత్రం అనసూర్య ఆదిలాబాద్, మర్రి శంకర్ స్వామి, పెద్దపల్లి, సామా ప్రియాంకరెడ్డి, వరంగల్, కమలాకర్ సిద్దిపేట, సువార్త జనగామ, కందుకూరి బాబూదేవ్, కరీంనగర్, బార్ల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం, 11)కల్చరల్ కార్యదర్శులు.. క్రిష్ణయ్య రంగారెడ్డి, రాజరత్నం ఖమ్మం, 12) స్పోర్ట్స్ కార్యదర్శులు.. రత్నాకర్ జగిత్యాల, మాన్‌సింగ్ జనగాం, సత్యం మేడ్చల్, గంగాధర్ నిర్మల్, 13) కార్యవర్గ సభ్యులు..: కొడికంటి వెంకన్న సూర్యాపేట, కొండ రాజేంద్రకుమార్ యాదాద్రి భువనగిరి, వెంకటప్ప నారాయణపేట్, రవి, కామారెడ్డి, కొమ్ము స్వప్న వరంగల్, అందె రవీందర్ కరీంనగర్, వామన్ రావు కొమరం భీం అసిఫాబాద్, రవి నల్లగొండ, మిర్యాలగూడ, ఆనంద్ గద్వాల్, స్రవంతి మెదక్, కె.హరిసింగ్ జగిత్యాల, తొర్రెం శ్రీనివాసరావు ములుగు, బిర్రు ఎల్లన్న వరంగల్‌కు చెందిన వారున్నారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ బాధ్యులను గజమాలతో ఘనంగా సత్కరించారు.